

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 18 మే 2026 పేజీలు : 04

# ధర్మవరం-నాందేడ్ కొత్త రైలు ప్రారంభం - ఎంపీ పార్థసారధి



ధర్మవరం హుజూర్ సాబ్ నాందేడ్ కొత్త రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న హిందూపూర్ ఎంపీ పార్థసారధి

**గుంతకల్ రైల్వే మే 17,ప్రభాత వార్త**

గుంతకల్ రైల్వే డివిజన్ ధర్మవరం హుజూర్ సాబ్ నాందేడ్ కొత్త రైలును హిందూపూర్ ఎంపీ పార్థసారధి జెండా ఊపి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ సేవల మంజూరుకు సహకరించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ , కేంద్ర సహాయ మంత్రి సోమన్న మరియు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎంపీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రయాణికులందరూ ఈ నూతన రైలు సేవలను వినియోగించుకొని సౌకర్యవంతమైన ప్రయాణాన్ని పొందాలని హిందూపురం ఎంపీ పార్థసారథి కోరారు. ఈ రైలు ధర్మవరం నుండి హుజూర్ సాబ్ నాందేడ్ వెళ్లే 17636 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి ఆదివారం ధర్మవరం నుండి ఉదయం 05:25 గంటలకు బయలుదేరి సోమవారం ఉదయం 08:05 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నాందేడ్ నుండి ధర్మవరం వెళ్లే 17635 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 22 నుండి ప్రతి శుక్రవారం సాయంత్రం 04:45 గంటలకు నాందేడ్ నుండి బయలుదేరి శనివారం సాయంత్రం 07:30 గంటలకు ధర్మవరం చేరుకుంటుంది. ఈరైలు ధర్మవరం నుండి కదిరి, మదనపల్లి, పాకాల, తిరుపతి, రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి, విజయవాడ, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, జమ్మికుంట, పెద్దపల్లి, కరీంనగర్, లింగంపేట, కోరుట్ల, ఆర్మూర్, నిజామాబాద్, బాసర, ముద్ ఖేడ్ జంక్షన్, స్టేషన్ల మీదుగా హుజూర్ సాబ్ నాందేడ్ కు చేరుకుంటుంది. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఎర్రమట్టి ఎంచక్కగా కర్ణాటక రాష్ట్ర పొలాలకు..

### ఇక్కడి మట్టి అక్కడ ప్రత్యక్షం..పొలాలు సస్యశ్యామలం



**అగళి, మే 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రామనపల్లి చెరువులో బంగారంతో సమానమైన ఎర్రమట్టి ఉంది. ఆ మట్టిని కొందరు స్వార్థ పరులు జెసిబిలతో తవ్వి ట్రాక్టర్ల ద్వారా కర్ణాటక రాష్ట్రాలైన గ్రామాలైన ఒసహల్లి, చిత్తఅగళి, బసవనపల్లి, కార్పేపల్లి తదితర గ్రామాలకు తోలి సొమ్ము చేసుకుంటున్నారు. చివరకు నాణ్యమైన మట్టిని కూడా ఇతర ప్రాంతాలకు తోలి ఐదారుగురు సొమ్ము చేసుకుంటున్నారు. వక్క, కొబ్బరి, మామిడి పూల తోటలకు తోలుకుంటే ఆ భూములు సస్యశ్యామలమై మంచి దిగుబడి వస్తుంది. అది తోసిరాజని వందకు ఐదువందలకు ఇక్కడి నాణ్యమైన ఎర్రమట్టిని ఇతర ప్రాంతాలకు తోలి మా భూముల్లో సారవంతం లేకుండా చేస్తునా ఏనరు. కర్ణాటక రాష్ట్ర భూములు వక్క, కొబ్బరి, మల్బరి, దానిమ్మతోటలు ఈ మట్టిని తోలడం మూలంగా మంచి దిగుబడి వస్తోందని, ఈ తతంగం గత ఐదారేళ్లుగా జరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. అటు రెవెన్యూ, ఇటు ఇరిగేషన్ శాఖ వారు చోద్యం చూస్తున్నారే తప్పా అక్రమంగా తరలిస్తున్న ఎర్రమట్టిని అడ్డుకునే వారే లేరు. ఇదే తతంగం ఇరిగేపల్లి చెరువులో కూడా జరుగుతోంది. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అక్రమ మట్టి రవాణాను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.




























## విద్య సమాజ అభివృద్ధికి బలమైన ఆయుధం

**- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి - కురుబ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో మంత్రి సవిత**





సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత, విద్యార్థులకు కనకదాస ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న మంత్రి

**పెనుకొండ మే 17 ప్రభాతవార్త**

విద్యే సమాజ అభివృద్ధికి బలమైన ఆయుధమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని మంత్రి సవిత తెలిపారు. అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో కురుబ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కురుబ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రి సవిత చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయ సంఘాలు, విద్యా సంఘాలు ఐక్యతతో ముందుకు రావడం సంతోషకరమన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.“ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్, డాక్టర్ వంటి ఉన్నత లక్ష్యాలను సాధించే సత్తా మన పిల్లల్లో ఉంది అని మంత్రి సవిత అన్నారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మరింత కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతూ, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు సూచిస్తూ, పిల్లలపై ఒత్తిడి చేయకుండా వారి ఆసక్తులు, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసి, విద్యపై దృష్టి సారించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నాణ్యమైన భోజనం, డిజిటల్ విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజన పథకం వంటి సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.“తల్లికి వందనం”, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. అలాగే సివిల్ సర్వీసుల కోచింగ్‌కు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాలల్లో 950 పైన మార్కులు సాధించిన 12 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో 580కు పైగా మార్కులు సాధించిన పదో తరగతి నలుగురు విద్యార్థులకు రూ.25 వేల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. అదేవిధంగా 508 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ప్రోత్సాహకాలు అందించారు.ఈ రోజు ప్రతిభా అవార్డులు అందుకుంటున్న విద్యార్థులే రేపటి సమాజానికి ఆదర్శంగా నిలవాలి. ఉన్నత స్థానాలకు చేరుకుని తమ తల్లిదండ్రులు, గురువులు, సమాజానికి గర్వకారణంగా మారాలి” అని మంత్రి సవిత ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు ఎస్. కె మల్లికార్జున, కురుబ సంఘం నాయకులు రాజహంస శ్రీనివాసులు, బోరంపల్లి ఆంజనేయులు, నెమలివరం ఈశ్వరయ్య, బీసీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు నాగార్జున,వివిధ విద్యా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తమ విద్యార్థి ప్రతిభా పురస్కారాల వేడుక

**- హాజరైన సిబిఐ మాజీ డైరెక్టర్ జేడి లక్ష్మినారాయణ..**



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న జెడి లక్ష్మినారాయణ

**అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త**

అనంతపురం నగరం ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్ నందు ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏపీఎస్ఎఫ్, ఏపీ వైఫ్, ఇన్స్పైర్ సంయుక్తంగా నిర్వహించిన ఉత్తమ ప్రతిభా పురస్కారాల వేడుకలలో భాగంగా అనంతపురం జిల్లాలో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 472 మంది విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిబిఐ మాజీ జెడి లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. కుల మతాల అతీతంగా ప్రతిభా ఆధారంగా అవార్డులు ఇవ్వడం విద్యార్థుల ప్రోత్సహించడం చాలా గొప్ప విషయమని ఆకుల రాఘవేంద్రని ప్రశంసించడం జరిగింది. విద్యార్థుల కష్టపడి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ ఆదెన్న గారు మాట్లాడుతూ జిల్లాలో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం విద్యార్థుల ప్రోత్సహించడం మంచి పరిణామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ నెంబర్ వెంకటప్ప మాట్లాడుతూ ఈరోజు ప్రతిభకు నిజమైన పట్టాభిషేకం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆకుల రాఘవేంద్ర గారు మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం ప్రతిపాదనంగా మాత్రమే అవార్డ్స్ ఇవ్వాలని నిశ్చయించి ప్రతి సంవత్సరం జరుగుతోందన్నారు. ఉత్తమ ప్రతిభ విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్తో పాటు ఉచితంగా మెటీరియల్ ,ఒక మొక్కను ఇస్తూ విద్యార్థులును తల్లిదండ్రులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిటిసి ఏఎస్పీ మల్లికార్జున వర్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పద్మజ గారు, ప్రముఖ గాయకులు లెనిన్ బాబు గారు, సుంకు వేణుగోపాల్ గారు, అనంత రాముడు, తేజేశ్వర్ రెడ్డి, యువ నాయకులు రమేష్, సింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ కన్వీనర్ జిలాన్ భాష, ఏపీ ఎస్ఎఫ్ నాయకులు గురుసాయి, శివ, నదీమ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వరుణదేవుడా కనికరించు స్వామి!

**- ఆకాశము వైపు ఎదురు చూస్తున్న జీవకోటి!**
**- ఎండుతున్న తోటలు దిక్కుతోచని స్థితిలో రైతులు**
**- చుక్క నీటి కోసం మూగజీవాల నరకయాతన**



ట్యాంకర్ ద్వారా నీటిని తోలుతున్న దృశ్యం

**అమరాపురం మే 17 ప్రభాతవార్త**

***ప్రకృతి వికోపం కారణంగా, వరుణుడు కరుణించని కారణంగా భూమిపై జీవించే జీవకోటి ఆకాశం వైపు చూస్తూ కరుణించు స్వామి వరుణ దేవుడా అని కోరుకునే పరిస్థితి నెలకొన్నది.దేశానికి వెన్నెముక వంటి అన్నదాతలైన రైతుల పాలిట శాపంగా మారింది. అనేక గ్రామాల్లో లక్షలాది రూపాయలు వెచ్చించి 1000 అడుగులు బోరు వేసిన కూడా చుక్క నీరు పడని దయనీయ పరిస్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రజలకు త్రాగునీరు అందడం కూడా కష్టతరంగా మారింది.***



ఎండిపోయిన బోర్

మడకశిర నియోజకవర్గంలో ఐదు మండలాల్లోకళ్ళు ఎదుట తమ కాయకష్టాలతో చెమటోడ్చి పెంచి పోషించిన వక్క, తమలపాకు తోటలు ఎండిపోతున్న పరిస్థితులను చూసి రైతులు జీర్ణించుకోలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే మూగజీవాల పరిస్థితులు మరి దారుణంగా ఉన్నాయి. తాగునీరు, ఆహారం దొరకక ఎండ తీవ్రతను భరించలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. పశుసంపద,గొర్రెలు ,మేకలకు మేతలేక త్రాగడానికి అడవుల్లో నీరు దొరకని దుస్థితిని కాపరులు చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నియోజకవర్గంలో ప్రభుత్వం వేలాది మూగజీవాల కోసం త్రాగునీరు మరియు పశుగ్రాసాన్ని అందించాలని రైతులు కోరుచున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 5వేల ఎకరాలకు పైగా వక్క తమలపాకు తోటలు, ఉద్యానవన పంటలు దానిమ్మ, మామిడి వంటి పండ్ల తోటలు రైతులు సాగు చేశారు. ప్రస్తుతం బోర్ల పై ఆధారపడి వేలాది ఎకరాల్లో పంటలు సాగుచేసిన రైతులకు భూగర్భజలాలు అడుగంటిపోయి బోర్లలో నీరు రాని కారణంగా పెట్టిన పంటలు ఎండిపోతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆలదపల్లి గ్రామంలో ఉన్నట్లుండి 30 దాకా బోర్లు నీరు రాక నిలిచిపోయి వక్క తోటలను రక్షించుకోవడానికి నీటి టాంకర్ల ద్వారా నీటిని సప్లై చేసుకుంటూ తోటలను రక్షించుకుంటున్నట్లు రైతు ముద్దరాజు,జగన్నాథ్ లు తెలిపారు వి అగ్రహారం గ్రామంలో గత 20 ఏండ్లుగా వి 1 మల్బరీ సాగుకు ఆ ప్రాంత రైతులు మొగ్గు చెబుతున్నారు .గతంలో వి 1 గ్రామంగా కూడా పట్టు పరిశ్రమ ద్వారా రైతులకు షెడ్లు నిర్మాణం చేసి ప్రభుత్వం అయితే వర్షాలు లేక రైతుల బోర్లలో నీళ్లు రాని పరిస్థితి కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మల్బరీ పంట సాగుతో పాటు వి వన్ మల్బరీ మొక్కలను ఇతర ప్రాంతాల రైతులకు అందిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందే రైతులకు భూగర్భ జలాలు అడుగంటిపోయి ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ప్రతినిత్యం మండల వ్యాప్తంగా రైతులు తమ పంటలను రక్షించుకోవాలని ఉద్దేశంతో లక్షలాది రూపాయలు వెచ్చించి బోర్లు వేయించిన కూడా నీరు పడని పరిస్థితి నెలకొన్నది. ఎక్కడ చూసినా రైతుల పొలాల్లో నీరు లేని బోరుబావులు దర్శనమిస్తున్నాయి. ప్రతినిత్యం అనేక గ్రామంలో వందలాదిగా బోర్లు గత ఆరు నెలలుగా వేస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం నుండి అమరాపురం ప్రాంతంలోని చెరువులకు కృష్ణ జలాలను తీసుకొని వస్తామని పాలకులు చెప్తున్నారు గాని ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ ప్రాంత రైతులు కృష్ణ జలాలను చెరువుల్లో చూడాలని చిరకాల కోరికను తీర్చాలని కోరుచున్నారు. దీని ద్వారా రైతుల కష్టాలు తీరుతాయని ఆశతో ఉన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల కృషి కారణంగా ట్రయల్ రన్ లో భాగంగా ఆలదపల్లి వరకు కృష్ణ జలాలు వచ్చాయి. కాలువల పనుల పూర్తి కాకపోవడంతో మరలా కృష్ణ జలాలను వదలకపోవడంతో రైతుల్లో ఉన్న నమ్మకం సన్నగిల్లింది. పాలకులు ప్రత్యేక దృష్టి సారించి అమరాపురం చెరువుకు కృష్ణ జలాలను తీసుకొని రావాలని రైతుల కోరుచున్నారు.

**ట్యాంకర్ల ద్వారా నీటిని సప్లై చేసుకుంటున్న రైతులను ఆదుకోండి : యువరైతు నాగోనపల్లి మంజునాథ్**



మండలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఉద్యానవన పంటలను మరియు తోటలను రక్షించుకోవడానికి అనేక మంది రైతులు నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని వదిలి రక్షించుకుంటున్నట్లు మండల యువ రైతు నాగోనపల్లి మంజునాథ్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ప్రకృతి విపత్తు క్రింద గుర్తించి ఉద్యానవన శాఖ ద్వారా ట్యాంకర్లలో నీటి సప్లై చేసుకుంటున్న రైతులకు ట్యాంకర్ డబ్బులను అందించాలని ఆయన కోరారు.

## పుట్‌పాత్ సరే..పార్కింగ్ సంగతేంటి..?!

02ATP17_02ATP17.qxd 17-05-2026 PM 11:13 Page 1



## డీజిల్‌పై వ్యాట్ రేట్ తగ్గించాలి

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరసింహులు డిమాండ్**



నరసింహులు

**గోరంట్ల, మే 17 ప్రభాతవార్త**

ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నంగనాసి మాటలు చెప్పి గెలిచిన తరువాత డీజిల్, పెట్రోల్‌పై మూడు రూపాయలు పెంచి దేశ ప్రజలను భారత ప్రధాని నరేంద్రమోడీ మోసం చేశారని పెనుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాలసముద్రం నరసింహులు ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ ఇక మన రాష్ట్రానికి సంబంధించి దేశంలో ఎక్కడా లేనివిధంగా డీజిల్ రేట్లు అధికంగా ఉన్నాయని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి డీజిల్, పెట్రోల్‌పై వ్యాట్ రేటును వెంటనే తగ్గించాలి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై ఒంటి కాలుపై లేచి స్పందించే జగన్ కేంద్ర నిర్ణయాలను ప్రశ్నించలేక పోతున్నారన్నారు. జగన్‌కు రాష్ట్ర ప్రజలపై ప్రేమ ఉంటే వెంటనే మోడీ నిర్ణయాలను బహిరంగంగా వ్యతిరేకించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నదని భవిష్యత్తులో మరో 10 రూపాయలు డీజిల్, పెట్రోల్ రేట్లు పెంచే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో మోడీ వెంటనే స్పందించి పెంచిన డీజల్, పెట్రోల్ రేట్లు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బలిజ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



విద్యార్థులతో బలిజ సంఘం నాయకులు

**హిందూపురం టౌన్ మే 17 ప్రభాతవార్త**

పట్టణంలో ఆదివారం రాయల్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో బలిజ కులానికి చెందిన పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, నగదును అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ అగ్రోస్ మాజీ చైర్మన్ నవీన్ నిశ్చల్, బలిజ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజ విద్యార్థులు అన్ని పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానానికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయల్ గోపాల్, కాపునాడు హిందూపురం పట్టణ అధ్యక్షుడు బలిజ విశ్వనాథ్, విజయానంద్, ప్రభాకర్, మారుతి, బైరిశెట్టి, శివరాం, శ్రీనివాసులు, హరినాథ్, విజయ్, బలిజ సంఘం ఉద్యోగులు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో స్నేహితులు

**సోమందేపల్లి మే 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1986 1996 మధ్యకాలంలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి వేరువేరు స్థాయిల్లో వేరువేరు ప్రాంతాల్లో స్థిరపడిన మేము ఈ సమ్మేళనం ద్వారా కలసి మాకు విద్యాబుద్ధులు అందించిన గురువులకు సన్మానించి వారి ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని వివిధ స్థాయిలలో ఉన్న మా పూర్వ విద్యార్థులు ఒకరికొకరు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రేషమ్మ, నిర్మలమ్మ, అస్వర్త నారాయణ, శంకర్ రెడ్డి, హరిప్రసాద్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**అగళి, మే 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని దాసేగౌడనపల్లి ఎస్సీ కాలనీలో నాగరాజు అనే వ్యక్తికి సంబంధించిన ఇళ్లు విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో దగ్ధమై, ఇంటిలో ఉన్న వస్తువులు, దుస్తులు, రాగులు, బియ్యం తదితరాలు కాలి బూడిదైనట్లు వారు వాపోయారు. ఉన్నఫలంగా తన ఇల్లు కాలిపోవడంతో బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. కట్టుబట్టలతో ఇంటిలో ఉన్నవారు షాక్‌సర్క్యూట్‌తో నిరాశ్రయులయ్యారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతి చెందిన ప్రకాష్

**చిలమత్తూరు, మే 17 ప్రభాతవార్త**

చిలమత్తూరు మండలంలోని గంగోత్రి దాబా వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రకాష్ అనే వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కర్ణాటక రాష్ట్రం మైసూరు రూపానగర్‌కు చెందిన ప్రకాష్ బస్సులో ప్రయాణిస్తుండగా గంగోత్రి దాబా వద్దకు రాగానే బస్సు ఆపడంతో ప్రకాష్ మూత్రవిసర్జన కోసం బస్సు దిగి బెంగుళూరు - హైదరాబాద్ హైవే దాటుతుండగా బెంగుళూరు వైపు నుండి వస్తున్న ప్రైవేటు బస్సు ప్రకాష్‌ను ఢీ కొంది. దీంతో తీవ్రంగా గాయపడిన ప్రకాష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు మంజునాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు చిలమత్తూరు ఎస్ఐ మునీర్ తెలిపారు.

## ఇంగ్లీష్‌పై పట్టు కలిగి ఉండటం అవసరం

**ఉరవకొండ, మే 17 ప్రభాతవార్త**

నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఇంగ్లీష్‌పై పట్టు కలిగి ఉండటం ఎంతో అవసరమని ప్రభుత్వ ఉపాధ్యాయుడు హరి అన్నారు. మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలోని ఆర్డీటీ పాఠశాలలో స్వేరోస్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో రవి స్వేరో పర్యవేక్షణలో విద్యార్థులకు నిర్వహిస్తున్న 45 రోజుల ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో ఆదివారం స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ కొనసాగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు హరి మాట్లాడుతూ ఇంగ్లీష్ చదవడం, రాయడం, మాట్లాడటం తెలిస్తే ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లి రాణించగలన్నారు. మాతృభాష మక్కువ పెంచుకోవడంతోపాటు ఇంగ్లీష్‌పై అవగాహన కలిగి ఉండాలని వివరించారు.

## నేడు నూతన రైల్వే ట్రాక్ పనులను పరిశీలించనున్న అధికారులు

**కంబదూరు, మే 17 , ప్రభాతవార్త**

కంబదూరుకు సమీపంలో ఉన్న కర్ణాటక కె. రాంపురం నుంచి పావగడ వరకు నూతనంగా నిర్మించిన రైల్వే ట్రాక్ పనులను నేడు హుబ్లీ రైల్వే అధికారులు పరిశీలించనున్నట్లు సమాచారం. ప్రత్యేక రైలు ఇంజన్ ద్వారా ట్రాక్ నాణ్యతతో పాటు స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులు పరిశీలించనున్నారు. ఈ పరిశీలన అనంతరం భద్రతా ప్రమాణాలు, సాంకేతిక అంశాలపై నివేదిక సిద్ధం చేయనున్నట్లు తెలుస్తోంది. రైల్వే ట్రాక్ ప్రారంభానికి ముందు నిర్వహించే కీలక తనిఖీలలో భాగంగానే ఈ పరిశీలన జరుగుతోంది.

## పైప్ లైన్ పగిలి వృధాగా త్రాగునీరు

**పట్టించుకోని అధికారులు**



బురదమయమైన రోడ్డు

**అమరాపురం మే 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వలస పంచాయితీ విరుపసముద్రం గ్రామంలోని ఎస్సీ మాల కాలోని లో ప్రభుత్వ త్రాగునీటి పైప్ లైన్ పగిలి నీరు వృధాగా రోడ్డుపై వెళ్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో నీరు దొరకక ప్రజలు అనేక గ్రామాల్లో నానాయాతన పడుతుంటే ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోకుండా పగలిగిన పైప్ లైన్ ను మరమ్మతు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణం.వృధా అయిన నీరు రోడ్డుపై వెళ్తుండడం కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మురికి మయంగా ప్రధాన రోడ్డు మారడంతో పాటు రోడ్డుపై వెళ్లే చిన్నారులు మహిళలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మండల మాల మహానాడు అధ్యక్షుడు విరపసముద్రం నరసింహామూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రోడ్డుపై బురద నీరు ప్రవహించి గుంతల మయంగా మారడంతో రాత్రి వేళలో ప్రమాదంలో జరిగే అవకాశాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను స్థానిక పంచాయతీ కార్యదర్శి వీర కరియప్పకు విన్నవించిన ఏలాంటి స్పందన లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తగునీటి పైప్ లైన్ మరమ్మతు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## కనకదాసు ప్రతిభ పురస్కార అవార్డును అందుకున్న కురుబ హితేష్.

**రొద్దం. మే 17 ప్రభాతవార్త**



హితేష్ కు మొమెంటు అందజేస్తున్న కురుబ సంఘం ప్రతినిధులు

విద్య సమాజాభివృద్ధికి బలమైన ఆయుధమని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కురుబ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలియజేయడం జరిగింది. మండల పరిధిలోని ఆర్ మరువపల్లి బి సి కాలనీకి చెందిన లక్ష్మీ సోమశేఖర్ కుమారుడు 10వ తరగతి పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నతమైన మార్కులు తెచ్చుకోవడంతో కురుబ సంఘం ప్రతినిధులు అనంతపురం లలితకళాపరిషత్‌లో అవార్డులు ప్రధానం చేసి నగదు బహు మానం అందించడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు గురువులు ఎన్నో వ్యయ ప్రయాసలతో మీకోసం ఎంతో కష్టపడుతూ మీ గురించి ఎన్నో కలలు కానీ మిమ్మల్ని చదివిస్తారని మీరు మంచి లక్ష్యంతో బాగా చదువుకొని ముందుకు పోవాలని ఆకాంక్షించడం జరిగింది అనంతరం ఉమ్మడి జిల్లాలోని పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు మేమంటూలాని ప్రదానం చేయడం జరిగింది.

## అనారోగ్యంతో అమ్మవారి పల్లి రమానందరెడ్డి మృతి

**-నివాళులు అర్పించిన మాజీమంత్రి ఉషశ్రీ చరణ్, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి**



రమానందరెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**పెనుకొండ మే 17 ప్రభాతవార్త**

పెనుకొండ మండల పరిధిలోని అమ్మవారిపల్లి వైసీపీ నాయకుడు రమానంద రెడ్డి అనారోగ్యతో మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ , మండల వైసిపి కన్వీనర్ సుధాకర్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మృతుని స్వగృహానికి వెళ్లి రమానందరెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు శ్రీనివాస్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, మాజీ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి,వైసీపీ నాయకులు నారాయణస్వామి, బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు జూదరులు అరెస్ట్

**బత్తలపల్లి మే 17 ప్రభాతవార్త**



అరెస్టు చేసిన జూదరులతో పోలీసు సిబ్బంది

మండలంలోని సంజీవపురం గ్రామ శివారులో జూదం నిర్వహిస్తున్న వారిపై దాడి చేసి ఏడుగురు జూదరులను వారి వద్ద నుండి రూ,12,560 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ధర్మవరం రూరల్ సిఐ ప్రభాకర్ పర్యవేక్షణ లో బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ లింగమయ్య, నారాయణ స్వామి, పెద్దన్న, ఆంజనేయులు, విజయ్ కుమార్ లతో కలిసి సంజీవపురం గ్రామ శివారులో జూదం ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ప్రత్యేక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో ఏడుగురు జూదరులను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుండి రూ. 12,560 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సోమశేఖర తెలిపారు. కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మండలంలో ఎక్కడైనా జూదం, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయకలయిక



నాటిగురువులతో పూర్వపు విద్యార్థులు

**రామగిరి, మే 17 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రామగిరిలోని ప్రభుత్వ పాఠశాలలో1994-95కి చెందిన 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు వారి యోగ క్షేమాలను తెలుసుకున్నారు. ఆనాటి గురువులను ఘనంగా సన్మానించి వారు బోధించిన విద్యాబోధనలగురించి వివరించారు. గురువులు ఆనాడు నేర్పిన క్రమశిక్షణ వల్లనే నేడు ప్రస్తుతం తాము మంచి స్థాయిలో ఉన్నామని గుర్తుకు చేసుకున్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల అందజేత...!



విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న దృశ్యం.

**ధర్మవరం, మే 17, ప్రభాతవార్త**

పది, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు యశోదమ్మ, వకీలు పెద్దయ్యకురుబ కల్యాణమండపం అభివృ ద్ధికమిటి సభ్యులు ఆదివారం సాయంత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ చెన్న కేశవపురంలో ఉన్నకురుబ కల్యాణమండపంలో ప్రతిభా అవార్డులపురస్కార సమావేశాన్ని నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్లో ఉత మ మార్కులు సాదించిన విద్యార్థులకు ప్రథమ బహుమతి కి రూ.3వేలు నగదుతో పాటు మెమోంటో, ద్వితీయ బహుమతికి రూ.2500 నగదు పాటు మెమోంటో, తృ తీయ బహుమతికి రూ.2వేలు నగదు. మెమోంటో కమిటి సభ్యులు అందజేశారు. అదేవిధంగా పదిలో 500మార్కులకు పైగా సాదించిన 50 మంది విద్యారులకు ఒక్కొక్కరికి రూ.1000 నగదుతోపాటు మెమోంటో అందజేశారు. అలాగే ఇంటర్లో 25 మందికి ఒక్కొక్కరికి రూ.1000 తోపాటు మెమోంటోను అందజేశారు. అదేవిధం గా జేఈఈ మెయిన్స్, నీట్, కొత్తగా ప్రభుత్వ ఉద్యోగం పొందిన 8 మందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు మాలగుండ్ల మల్లికార్జున,ఏపీసీడ్స్ రాష్ట్రకార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, కమిటి జనరల్ సెక్రటరీ కప్పలబలరాముడు కోశాధికారి బండి ఉజనపు ఉపాదశులుకోటి వెంకటేశ్ బిల్లే యజ్ఞన్న, గవ్వలనారాయణస్వామి. డైరెక్టర్లు పాల్గొన్నారు.

## దోబీఘాట్ నిర్మాణానికి భూమిపూజ



దోబీఘాట్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న టీడీపీనాయకులు

**రామగిరి, మే 17 ప్రభాతవార్త**

మండలంలోని పేరూరు గ్రామంలో స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో దోబీఘాట్ నిర్మాణానికి ఆదివారం భూమి పూజచేశారు. మండలంలోనే పెద్దగ్రామమైన పేరూరులో రజకులకు గతంలో ఏర్పాటుచేసిన దోబీఘాట్లు దెబ్బతిన్నాయి. వైసీపీ ప్రభుత్వం హయాంలో నిర్మించిన దోబీఘాట్లను కూడా తొలగించారని టీడీపీ నాయకులు అన్నారు. గ్రామంలో రజకులు ఎక్కువగా ఉన్న దోబీఘాట్లు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, టీడీపీనాయకులతో కలిసి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్‌లను రజకులు కలిశారు. దీంతో ఎమ్మెల్యే దోబీఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించింది. దీంతో భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. బీసీలకు న్యాయం జరగాలంటే ఎప్పుడైన టీడీపీ ప్రభుత్వమే అధికారంలో ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు అధ్యక్షులు లక్ష్మీనారాయణరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు వెంకటేశ్ లు, గ్రామ కమిటి అధ్యక్షులు సుబ్రమణ్యం, టీడీపీ నాయకులు బెస మల్లికార్జున, కాంట్రాక్టర్ అంజీ, యూనిట్ ఇన్చార్జ్ శ్రీనివాసులు, రామాంజి, మైనార్టీ సెల్ షేక్ దాదాపీరా, చాంద్ బాషా, వడ్డేకన్న, చాకలిరామన్న సురేశ్ వెం కటరామిరెడ్డి పాల్గొన్నారు.

## రెండు రోజుల మహాసభను సక్సెస్ చేద్దాం

**- పిలుపునిచ్చిన ప్రగతిశీల జిల్లా అధ్యక్షురాలు జయలక్ష్మి, మండల అధ్యక్షురాలు సుకన్య**



పోస్టర్లు విడుదల చేస్తున్న మహిళలు

**గోరంట్ల, మే 17 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి అనుబంధ ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ప్రత్యేక కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల నాయకులు మాట్లాడుతూ ఈనెల 23, 24తేదీల్లో జరగబోవు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలంటూ గోరంట్ల ప్రగతిశీల మహిళలు కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు జయలక్ష్మి, మండల అధ్యక్షురాలు సుకన్య, ఉపాధ్యక్షురాలు డిఈ మంజుల, కుతబాయినపల్లి గ్రామ కమిటీ మెంబర్లు అలివేలమ్మ, భారతమ్మ, చంద్రమ్మ, లక్ష్మీదేవి, ఓబులమ్మ, నరసమ్మ, రత్నమ్మ, శివమ్మ, లక్ష్మీనరసమ్మ, మనీ, అదిలక్ష్మి, జి.జయలక్ష్మి, సరస్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శనేశ్వర జయంతి, అమావాస్య పూజలు

**- కాలభైరవస్వామి ఆలయంలో భక్తుల రద్దీ**

**- కూష్మాండ దీపోత్సవం ప్రత్యేక ఆకర్షణ**

**ధర్మవరంటౌన్ , మే 17 ప్రభాతవార్త**

శ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో శనేశ్వర జయంతి, అమావాస్య పూజలు రెండు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. శనివారం అమావాస్యతో పాటు శనేశ్వరుని జయంతి రావడంతో ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల అమావాస్య సందర్భంగా నిర్వహించే కూష్మాండ దీపోత్సవం ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు బూడిద గుమ్మడి కాయలపై దీపాలు వెలిగించి కాలభైరవుడును భక్తిపూర్వకంగా ప్రార్థించారు. కాలభైరవుడు కాలాన్ని శాసించే దైవమనే విశ్వాసంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు.శనేశ్వర జయంతి సందర్భంగా స్వామివారికి నువ్వుల నూనెతో తైలాభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకం వలన శని దోషాలు తొలగి శుభఫలితాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఆలయ పూజారి ధనుంజయ ఆచారి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి దోష నివారణ పూజలు, సంకల్ప పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం నిర్వహించిన కంకణదారణ కార్యక్రమంలో స్వామి సన్నిధిలో పూజించిన కంకణాలను భక్తులకు అందజేశారు. కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 20న రామగిరిలో ముత్యాలమ్మ జాతర

**రామగిరి, మే 17 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రామగిరిలో ఈనెల 20న ముత్యాలమ్మ అమ్మవారి జాతర నిర్వహించనున్నట్టు గ్రామపెద్దలు తెలిపారు. 19న అమ్మవారిని ముత్యాలమ్మపల్లి నుంచి గ్రామానికి తీసుకురావడం జరుగుతుందని ఆ రోజు రాత్రి ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం అమ్మవారికి చీర, వడిబియ్యం ఇచ్చి ఘనంగా సాగనంపడం జరుగుతుం దన్నారు. రామగిరి ఆడపడచులు ముత్యాలమ్మ అమ్మవారిని కొలుసుకుంటామన్నారు. జాతర కార్యక్రమానికి భక్తులందరూ హాజరుకావాలన్నారు.

## హెచ్ఐవి బాధితులపై వివక్షకు తావులేకుండా రూపుమాపాలి

**- అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యాంజలి దినంలో డాక్టర్ అనుపమ జేమ్స్ పిలుపు**



ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము మే 17 ప్రభాతవార్త**

హెచ్ఐవి/ఎయిడ్స్‌తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల సమాజంలో వివక్షను రూపుమాపాలని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యాంజలి దినం నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, హెచ్ఐవి/ఎయిడ్స్‌తో మృతి చెందిన వారికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి/ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారికి సంఘీభావం తెలపడం, వివక్షను తొలగించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమన్నారు."వారసత్వాన్ని వెలిగించండి.. మేము గుర్తుంచుకుంటాం.. అవగాహనతో ముందుకువెళ్తాం.. చర్య తీసుకుంటాం" అనే నినాదంతో ఈ ఏడాది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.హెచ్ఐవి నియంత్రణ జిల్లా సూపర్వైజర్ జి.వి.రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 2.34 లక్షల మంది ఏఆర్‌టీకేంద్రాల ద్వారా చికిత్స పొందుతూ సాధారణ జీవితం గడుపుతున్నారని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 10,490 మంది హెచ్ఐవి బాధితులు గుర్తించగా, వారిలో 7,110 మంది క్రమం తప్పకుండా మందులు వాడుతున్నారని చెప్పారు. జిల్లాలో 2 ఏఆర్‌టీ కేంద్రాలు, 8 లింక్ ఏఆర్‌టీ కేంద్రాలు సేవలు అందిస్తున్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రావి కుటుంబ సేవా సమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న రావి కుటుంబ సేవా సమితి సభ్యులు

**పెద్దపప్పూరు మే 17 ప్రభాతవార్త**

మండలంలోని వరదాయపల్లి గ్రామంలో రావి కుటుంబ సేవా సమితి ఆధ్వర్యంలో దాదాపు 10 మంది పేద విద్యార్థులకు విద్యాభ్యాస నిమిత్తం రాష్ట్ర కమిటి సభ్యులు రావి వెంకటనాయుడు రూ.1.40లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావి కుటుంబ సేవా సమితి ఆధ్వర్యంలో గత పదేళ్లుగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయం అందజేయడం ఆనవాయితీ అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల12న విజయవాడలో సేవా సమితి ఆధ్వర్యంలో రావి కుటుంబంలో వెనుకబడిన విద్యార్థులైన 63మందికి దాదాపు రూ.12లక్షలు సమితి అధ్యక్ష, కార్యదర్శులు రావి గోపాలక్రిష్ణ, రావి సత్యనారాయణ, కోశాధికారి రావి రమేష్‌లు ఆర్థిక సహాయం అందజేశారన్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది వరదయాయపల్లి గ్రామంలోని విద్యార్థులకు రావి కుటుంబ ముఖ్యులు రావి జయచంద్రనాయుడు, రావి చంద్రశేఖర్ నాయుడు, రావి సత్య, రావి బాబు, రావి వెంకటనారాయణ, రావి రాజశేఖర్ నాయుడు, బోయపాటి మోహన్, బోయపాటి రామచంద్రల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశామన్నారు.

## నీటి సమస్యతో అప్పలేపల్లి ప్రజల అవస్థలు

**-పంచాయతీ నీళ్లు పొలాలకు తరలింపు ఆరోపణలు**

**- చర్యలు తీసుకోవాలని జేఏసీ చెలిమప్ప డిమాండ్**



తాగునీటి సమస్యపై ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన అప్పలేపల్లి మహిళలు

**కుందుర్పి (కళ్యాణదుర్గం), మే 17, ప్రభాతవార్త**

కుందుర్పి మండలం అప్పలేపల్లి గ్రామంలో రెండు నెలలుగా తాగునీటి సమస్య తీవ్రంగా వేధిస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యారని ఎస్సీ, ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షులు జేఏసీ చెలిమప్ప ఆరోపించారు. సమస్య పరిష్కారం కోరుతూ ఆదివారం గ్రామ మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన చేపట్టిన ఘటనపై ఆయన స్పందించారు. గ్రామంలో గొంతు తడుపుకోవడానికి కూడా నీళ్ల లేని పరిస్థితి నెలకొందని, సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది వ్యక్తులు పంచాయతీ మంచినీటిని అక్రమంగా తమ పొలాలకు తరలించి పంటలకు వినియోగిస్తు న్నారని, దీనివల్ల గ్రామంలో తాగునీటి కొరత మరింత తీవ్రతర మైందని ప్రజలు ఆరోపిస్తు న్నారని తెలిపారు. పంచాయతీ నీటిని దుర్వినియోగం చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జేఏసీ చెలిమప్ప డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## వి హెచ్ పి రాష్ట్ర అధ్యక్షుడు మరణం తీరని లోటు

**బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి**

**పుట్టపర్తి రూరల్ 17 ప్రభాతవార్త:**

విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు రంగ రెడ్డి సాయి రెడ్డి అకాలమరణంపై బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కదిరి లో మాట్లాడుతూ నంద రెడ్డి సాయి రెడ్డి ఒక సంస్థ నాయకుడే కాదని హిందూ సమాజ చైతన్యానికి ప్రత్యేకగా నిలిచిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ధర్మ పరిరక్షణకు చేసిన పోరాటం దేవాలయాల నిర్మాణం మరియు సంరక్షణలో చూపిన చదవ గొప్పదని తెలిపారు. మంద రెడ్డి సాయి రెడ్డి మరణం వ్యక్తిగతంగా తనకు కూడా తీవ్ర వేదన కలిగించిందని విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆయనతో కలిసి పనిచేసిన అనుభవం ఎన్నటికీ మరువలేనని ఉన్న అంకితభావం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని పేర్కొన్నారు. వారి ఆత్మకు సంగతులు ప్రసాదించాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## కాళికాంబ దేవి కమటేశ్వరాయస్వామికి ప్రత్యేక పూజలు

**రొళ్ల మే17( ప్రభాత వార్త)**

మండలంలోని రత్నగిరి కోటలో వెలసిన కాళికాంబదేవి కమటేశ్వరాయ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో మూల విరాట్లకు ఆలయ అర్చకులు వివిధ రకాల పూలమాలలతో అలంకరించి పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం ఆలయాల్లో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. తదుపరి భక్తులకు ఆలయల్లో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి

## ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

అనంతపురం కలెక్టరేట్ మే 17 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 ,30 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పి డిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా , తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకు రావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ డయల్ యువర్ ఏపీఎస్పీడ సీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమ వారం ఉదయం 8:30 నుంచి 9:30 వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహి ంచడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థా యిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకు వచ్చేందుకు వీలుగా వినియోగ దారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవ చ్చునని తెలియజేశారు. తిరుపతి: 871265 2679, చిత్తూరు: 79931479 79, నెల్లూరు: 08 6123 20427, అన్నమయ్య: 94408 174 49 ,కడప: 0856224 2457, కర్నూ లు: 7382614 308 ,నంద్యాల: 738 2618 976, అనంతపురం: 915 479 03 50 ,శ్రీసత్యసాయి జిల్లా 9963707 847,ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియో గదారులు సద్వినియో గం చేసుకోవాలని సూచించారు.



ఏపీఎస్పీడీసీఎల్ ఈఎండి శివశంకర్

# 'ఆర్టీసి'ని ప్రవేటీకరిస్తే ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధిచెపుతారు

## - ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్

అనంతపురం మే17 ప్రభాతవార్త

.ప్రభుత్వ ప్రజా రవాణా సంస్థ(ఆర్టీసి)ను కూటమి ప్రభుత్వం ప్రవేటీకరిస్తే ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్ హెచ్చరించారు. స్థానిక డిపో ఎదుట ఆదివారం ఏపి పిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా రెండవ రోజు ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వానికి నిరసన తెలియజేయ డంతో పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ శనివారం సాక్షాత్తు ఆర్టీసి చైర్మన్ కొనకల్ల నారాయణ ఆర్టీసిని ప్రవేటీకరణ దిశలో వుందని, ఉద్యమిస్తే తాను కూడా సహకారం అందిస్తానని చెప్పారన్నారు.

జోనల్ అధ్యక్షులు పి.ఎస్.ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ-శక్తి పథకాన్ని విజయవంతం చేస్తు న్న తరుణంలో ఆర్టీసి ఉద్యోగులు విధి నిర్వహణలో చిన్నపాటి పొరపాట్లు చేస్తే జిల్లా ఇన్‌చార్జ్ డిపిటిఓ(ఆర్ఎం) ఉద్యోగులను సస్పెండ్ చేయడం లేకుంటే ఉద్యోగం తొలగించడం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 5న వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసినా ఇప్పటివరకు స్పందించకుండా నియంతలా వ్యవహరిస్తుండడం బాధాకర మన్నారు. రాష్ట్రం లో ఎంప్లాయీస్ యూనియన్ మెజార్టీతో కొనసాగుతున్న విషయం తెలిసి ందేనన్నారు. ఇలాంటి తరుణంలో ఏదేని డిమాండ్లను ఉన్నతాధికారి వద్దకు తీసుకెళ్లితే నాయకులను పిలిపించి చర్చించడం ఆనవాయితీ అన్నారు. అయి తే ఇక్కడా ఇన్‌చార్జ్‌గా జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీలక్ష్మి అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ఉద్యోగు ల పట్ల నియంతగా వ్యవహరిస్తూ జిల్లా లోని డిపో మేనేజర్లను, కిందిస్థా యి అధికా రులను తన గుప్పెట్లో వుంచుకునేందుకు వివిధ రూపా ల్లో ప్రయ త్నం చేయడం శోచనీ యమ న్నారు. అనంత పురం డిపో ఎంఎఫ్ సహచర ఉద్యోగు లను, కింది స్థాయి అధికారులను అవమాన కరంగా మాట్లాడుతూ మానసిక క్షోభకు గురి చేయడం మంచిదికాదన్నారు. ఈ నెల 5న ఇచ్చిన వినతిపత్రం మేరకు సర్కు లర్ 1/2019 అమలు చేసి జిల్లా ఓడి డ్యూటీలను సీనియార్టీ ప్రకారం వేయాలని, ఏడిసిలను షఫ్లింగ్ తదితర ప్రధాన డిమాండ్లపై స్పందించ నందుకు సోమవారం నుంచి డబుల్ డ్యూటీ విధులకు వెళ్లకుండా యూని యన్ నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో జోనల్ ఉపాధ్యక్షులు ఆర్.విశ్వనాథరెడ్డి, జోనల్ ప్రచార కార్యదర్శి డి.ఓ. రత్నం, రీజనల్ నాయకులు పిఎస్ఏ.ఖాన్, ఎం.ఎస్.రాజు, జి.ఎస్.రెడ్డి, కె.కల్లప్పతో పాటు డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.హెచ్.ఆర్.ఖాన్, సోముశేఖర్‌రెడ్డి, కోశాధికారి ఎం.వి.గోపాల్, ట్రెజరర్ ఎం.వేణుగోపాల్, గ్యారేజ్ కార్యదర్శి ముత్యాలు తదితదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

# ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులుగా రాయాసం హరిప్రసాద్

కదిరి, మే 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులుగా రాయసం హరిప్రసాద్ ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలోని దత్త ఫంక్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో తాలూకా సంఘాన్ని ఎన్నుకున్నారు. కదిరి తాలూకా అధ్యక్షు లుగా రాయాసం హరిప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులుగా డాక్టర్ హుస్సేన్, కార్యదర్శిగా డి సుధాకర్, ఆర్గనైజేషన్ కార్యదర్శిగా మురళీధర్ రెడ్డి, కోశాధికారిగా రవి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన తాలూకా సంఘం నాయకులకు ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో దుస్సాల లతో పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తాలూకా అధ్యక్షులు రాయస హరి ప్రసాద్ మాట్లాడు తూ తన పై నమ్మకంతో తాలూకా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూ కదిరి డివిజన్ పరిధి లోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కారంతోపాటు, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన తాలూకా అధ్యక్షులకు సన్మానిస్తున్న ఉద్యోగులు.

# దౌర్జన్యపరుల నుండి కాపాడండి - బాధితుడు న్యాయవాది హనుమన్న వేడుకోలు

అనంతపురం కల్చరల్, మే 17 ప్రభాతవార్త

అనంతపురం నగర శివారులోని టీవీ టవర్ సమీపంలో ఉన్న న్యాయవాది హనుమన్నకి సంబంధించిన ఇంటిపై కొందరు దాడి చేసి ధ్వంసం చేశారని బాధితుడు హనుమన్న, రమాదేవిలు కన్నీటి పరిమితమయ్యారు. ఆదివారం ధ్వంసం చేసిన ఇంటిని చూపిస్తూ వారు మీడియాతో మాట్లాడారు. 2006 సంవత్సరంలో కొనుగోలు తీసిన ఇంటి స్థలం తమదేనంటూ కొందరు తరుచూ తమపై దౌర్జనంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఈ విష యంపై పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. వీరు దౌర్జన్యం చేసిన ప్రతిసారి పరిటాల కుటుంబం పేరు వాడుకుంటూ బెదిరిస్తున్నారన్నారు.

ఆటు తెలుగు దే శం పార్టీకి.. ఇటు పరిటాల కుటుంబానికి చెడ్డ పేరు చేస్తున్నారని, ఈ విష యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత జోక్యం చేసు కొని పేదలమైన తమకు న్యాయం చేయాలని న్యాయవాది హనుమన్న విజ్ఞప్తి చేశారు.



: రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాల దృశ్యం

# మాదిగలు ఎస్సీ వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

## - ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇన్ ఛార్జ్ ముమ్మడివరపు చిన్న సుబ్బారావు మాదిగ

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

ఏపీ లోని అన్ని జిల్లాల్లో మాదిగలు పోరాడి సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను, మాదిగ విద్యార్థులు బాగా చదువుకుని ఉద్యోగాలు దక్కిం చుకోవాలని ఎమ్మార్పిఎస్ అనంతపురం జిల్లా ఇన్ ఛార్జ్ ముమ్మడివరపు చిన్న సుబ్బారావు మాదిగ పిలుపునిచ్చారు. అనంతపురంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.

ముఖ్య అతిథిగా చిన్న సుబ్బారావు మాదిగ హాజరై మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ఫలాలను అం దుకునేందుకు మాదిగల్లో చదువు పట్ల అవగాహన కల్పించేందుకు కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప మాదిగ, జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, సీనియర్ నేత దాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్నాథ్ మాదిగ, నాయకులు బండారు చంద్ర, జిల్లా అధ్యక్షులు రమేష్, మాదిగ యు వసేన నాయ కులు బానాసి శీనా, జిల్లా కన్వీనర్ మంజు, నగర అధ్య క్షులు నాగభూషణ, జిల్లా అధ్యక్ష రాలు స్వతంత్ర కుమారి మరియు అనంతపురం జిల్లాలోని 32 మండ లాల అధ్యక్షులు, మండల అధ్యక్షు లు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిన్న సుబ్బారావు

# జోరుగా అక్రమ రియల్ ఎస్టేట్ దందా

## - ప్రభుత్వ నిబంధనలకు తూట్లు - రైతులను మోసం చేస్తూ వ్యవసాయ భూముల్లో అక్రమ ప్లాట్లు

పుట్లూరు, మే 17 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ రియల్ ఎస్టేట్ దందా రోజురోజుకు పెరుగుతోంది. ప్రభుత్వ అనుమతులు లేకుండానే వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చి ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్న ఘటనలు అనేక ప్రాంతాల్లో వెలుగుచూస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారుల పర్యవేక్షణ లేకపోవడాన్ని ఆసరాగా తీసుకుని నిబంధనలను తుంగలో తొక్కుతూ కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణాలకు సమీప గ్రామాల్లో ఈ దందా మరింత వేగంగా కొనసాగుతోంది. రైతుల నుంచి తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసి, ఎటువంటి లేఅవుట్ అనుమతులు లేకుండా రోడ్లు వేయడం, బోర్డులు ఏర్పాటు చేయడం, ఆకర్షణీయ ప్రకటనలతో ప్రజలను మభ్యపెట్టడం జరుగుతోంది. "త్వరలో మున్సిపాలిటీ పరిధిలోకి వస్తుంది", "భవిష్యత్తులో భారీ అభివృద్ధి" అంటూ ప్రచారం చేసి అమాయక ప్రజల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని సమాచారం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలంటే రెవెన్యూ శాఖ, పట్టణాభివృద్ధి సంస్థలు, సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తప్పనిసరి. అయితే చాలాచోట్ల ఈ ప్రక్రియను పూర్తిగా పక్కనబెట్టి అక్రమంగా ప్లాట్లు వేస్తున్నారు. కొన్ని వెంచర్లలో కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడంతో కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్రమ లేఅవుట్ల కారణంగా భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరి స్తున్నారు. రిజిస్ట్రేషన్ జరిగినా ప్రభుత్వ అనుమతులు లేకుంటే నిర్మాణాలకు అనుమతి రాకపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ కొంతమంది మధ్యవర్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు భారీ కమీషన్ల ఆశతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆ ం ో ఎ ఐ ల ు వినిపిస్తున్నాయి. ఇటీవల అనేక ప్రాంతాల్లో ఫిర్యాదులు పెరగడంతో అధికారులు అక్రమ వెంచర్లపై దృష్టి సారించినట్లు సమాచారం. అనుమతులు లేకుండా ప్లాట్లు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరి స్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల నోటీసులు జారీ చేయడంతో పాటు ప్లాట్లు వేసిన ప్రదేశం లో రాళ్లు తొలగించినట్లు తెలిసింది. అయితే అక్రమ దందాను పూర్తిగా అరికట్టాలంటే సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల్సి న అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు లేని వెంచర్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, అమాయక ప్రజలు మోసపోకుండా అవగాహన కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



గాండ్లపాడు సమీపంలో అక్రమంగా వేసిన ప్లాట్లు

# నేడు గంగాభవాని దేవస్థానంలో బహిరంగవేలం

తాడిపత్రిఅర్బన్, మే 17 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం గంగాదేవిపల్లి గ్రామ సమీపంలో వెలసిన గంగాభవాని దేవస్థానం ఆవరణలో సోమవారం ఉదయం 9 గంటలకు బహిరంగవేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాభవాని దేవస్థానంకు సంబంధించి నిరుపయోగంగా వున్న ఇనుప సామాగ్రికి బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఉదయం 10 గంటలకు గంగాభవాని దేవస్థానముకు సంబంధించి హుండీలను లెక్కించడం జరుగుతుందన్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనే భక్తులు డ్రస్ కోడ్ నిబంధనలు పాటించి లెక్కింపులో పాల్గొనాలని ఇఒ తెలియచేశారు.



గంగా భవాని అమ్మవారు

# బాణసంచా దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు

తాడిపత్రిటౌన్, మే 17 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణం, పరిసర ప్రాంతాల్లోని బాణసంచా విక్రయ కేంద్రాలను ఆదివారం అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ సోమశేఖర్, సివిల్ సప్లైస్ డెప్యూటీ తహశీల్దార్ మల్లేష్‌ప్రసాద్, అగ్నిమాపక శాఖాధికారి మోహన్‌బాబు, రూరల్ ఎస్ఐ ధరణిబాబు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో ప్రధానంగా ఎల్ఇ-3, ఎల్ఇ-5 లైసెన్స్ కలిగిన దుకాణాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో లైసెన్స్ నిబంధనలకు అనుగుణంగా బాణసంచా నిల్వ ఉందా లేదా అని స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే దుకాణాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ ఎక్స్‌టింగ్యుషర్లు, ఇసుక బకెట్లు, నీటి సౌకర్యం అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ప్రతి దుకాణం వద్ద "నో స్మోకింగ్" బోర్డులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ వైరింగ్ సురక్షితంగా ఉండాలని వ్యాపారులకు సూచించారు. లైసెన్స్ గడువు ముగిసిన వారు వెంటనే నిబంధనల ప్రకారం పునరుద్ధరించుకోవాలని అధికారులు ఆదేశించారు. "ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యమని నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



బాణసంచా దుకాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

# సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా నేడు తాడిపత్రిలో దళిత క్రైస్తవుల నిరసన

తాడిపత్రిటౌన్, మే 17 ప్రభాతవార్త

దళితులు క్రైస్తవ మతం స్వీకరిస్తే ఎస్‌సి హోదా రద్దు అవుతుందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా తాడిపత్రి నియోజకవర్గ దళిత క్రైస్తవులు నిరసన కార్యక్రమం చేపట్టనున్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు తాడిపత్రి తహశీల్దార్ కార్యాలయంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేయనున్నట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దళితులు, దళిత క్రైస్తవులు, పాస్టర్లు, సంఘ పెద్దలు పెద్దసంఖ్యలో హాజరుకానున్నారు. దేశ దళితులు ఈ తీర్పును వ్యతిరేకిస్తున్నారని, మా గొంతును ప్రభుత్వం వరకు వినిపించేందుకు అందరూ ఐక్యంగా తరలిరావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సదరు తీర్పుపై పునఃపరిశీలన చేయాలని, దళిత క్రైస్తవులకు ఎస్‌సి హోదా కొనసాగించాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.



ఆనంద్

# మిస్సింగ్ కేసు నమోదు

పుట్లూరు, మే 17 ప్రభాతవార్త

పుట్లూరు మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన మీసాల కోన మహేంద్ర తన కొడుకు మీసాల అశోక్ మిస్సింగ్ అయినట్లు పుట్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కొడుకు అశోక్ ఈ నెల 13తేదీన అనంతపురంలో తన స్నేహితుని బర్త్‌డే పార్టీ వుందని ఇంటిలో చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్లాడన్నారు. అయితే ఇంటికి తిరిగిరాకపోవడంతో అశోక్ కోసం వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో తండ్రి మీసాల కోన మహేంద్ర ఫిర్యాదు మేరకు పుట్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



మీసాల అశోక్ (ఫైల్ ఫోటో)

# 19,20 తేదీల్లో హుండీల లెక్కింపు

తాడిపత్రిటౌన్, మే 17 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పురాతన ఆలయాల హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని ఈ నెల 19, 20వతేదీల్లో నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19వతేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం హుండీల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. 20వతేదీ బుధవారం ఉదయం 10 గంటలకు చింతల వేంకటరమణస్వామి ఆలయం హుండీలు లెక్కింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. హుండీల లెక్కింపులో పాల్గొనే భక్తులు డ్రెస్ కోడ్ నిబంధనలు పాటించి పాల్గొనాలని ఇఒ తెలియచేశారు.

# ప్రత్యేక అలంకరణలో అశ్వత్థనారాయణస్వామి

పెద్దపప్పూరు, మే 17 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన అశ్వత్థంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అశ్వత్థనారాయణస్వామికి అర్చకులు సుధీర్‌కుమార్‌శర్మ, అనిల్‌కుమార్‌శర్మలు పంచామృతాభిషేకాలు అర్చనలు, మహామంగళహారతి, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీచక్రభీమలింగేశ్వరునికి అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్‌రెడ్డి, సిబ్బంది గురప్ప, అరుణ్ పాల్గొన్నారు.

# మాల మహానాడు నూతన జిల్లా కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



మాల మహానాడు నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్న దృశ్యం

అమడగూరు, మే 17 ప్రభాతవార్త

మాల మహానాడు నూతన జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షు లుగా డాక్టర్ చెరుకూరి గంగులయ్య, బి.ఆర్.పాండు రంగమూర్తి, జిల్లా అధ్యక్షుడిగా ఎం.ఎన్.మూర్తి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మాల మనో హర్, కోట్ల మల్లికార్జున, మధు, లక్ష్మినారాయణ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కార్యదర్శిగా సోముకుమార్, జాయింట్ సెక్రటరీగా బి.రవీంద్ర, కోశాధికారిగా కురుగుంట గోవిందు, జిల్లా కార్యనిర్వహణ సమన్వయకర్తగా గొల్లపల్లి నాగేంద్ర, జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా బసవరాజు అనిల్‌ను ఎన్నుకున్నారు. న్యాయ సలహాదారుగా కృష్ణమూర్తి, ముఖ్య సలహాదారులుగా ఎం.లక్ష్మినారాయణ, ఎన్.శ్రీనివాసులు, రామచంద్ర, ఈశ్వరయ్యలను నియమించారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గుమ్మగట్ట ఈశ్వరయ్య, గడ్డం శ్రీనివాసులు, సోమన్న, పి.ఇల్లూరి ఓబులేసు, గుడిబండ మూర్తి, శంకర్‌నారాయణ, అమడగూరు కె.హనుమంతు ఎంపికయ్యారు. సమాజ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేసి మాల మహానాడును మరింత బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# సజావుగా తాలీం ఏ హునర్ పరీక్ష

అనంతపురం, మే 17 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణం ఆర్ట్స్ కాలేజ్ కళాశాలలో "తాలీం ఏ హునర్" పరీక్ష రాయడానికి వచ్చిన దాదాపు 851 మంది విద్యార్థులకు నిర్భయంగా పరీక్ష రాయాలని రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె.యం.షకిల్ షఫీ కలిసి తెలియజేశారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఏర్పాటు చేసిన టాలెంట్ టెస్ట్ అందరూ ఉత్తీర్ణులు కావాలని, పై చదువులకు ఆర్థిక భారం లేకుండా ఉన్నతమైన చదువులు చదువుకోవాలని. మరొకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్‌కి, ఎన్.ఎం.డి ఫరూక్‌కి ముఖ్య ంగా అబ్దుల్ అజీజ్ రాష్ట్ర బోర్డ్ చైర్మన్‌కి, షరీఫ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు.



పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులు

# ఎపిఏ బౌలింగ్ హంట్‌కు అనూహ్య స్పందన

అనంతపురం సిటీ, మే 17 ప్రభాతవార్త

ఎపిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భౌలింగ్‌హంట్ సెలక్షన్లకు అనూహ్య స్పందన లభించింది. ఏసిఏ ఆధ్వర్యంలో మెరుగైన బౌలర్లను ఎంపిక చేసేందుకై ఆర్డిటి క్రీడా మైదానంలో ఆదివారం భౌలర్ల సామర్థ్యాన్ని పరిశీలించారు. సౌత్‌జోన్‌లో భాగంగా కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాల నుంచి 167 మంది భౌలర్లు రిజిస్ట్రేషన్ చేసుకోగా 120 మంది క్రీడా కారులు హాజరయ్యారు. వీరిలో ఏసిఏ నిర్దేశించిన 125 కిలోమీటర్ల వేగంతో భౌలింగ్‌ను ప్రవీణ్, సుశాంత్‌రెడ్డి, శంకర్‌నారాయణ, విఘ్నేష్ దినకర్, అభినయ్‌రెడ్డిలు, స్పిన్నర్ విభాగంలో విష్ణువర్ధన్‌లు అర్హత సాధించారు. క్రీడాకారుల భౌలింగ్ విధానాన్ని ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, సెలక్టర్లు షాషావలి, నరేష్, శివరాజ్, ఇస్లాంబాషా, అబ్జర్వర్లు సర్దార్, బొమ్మన్న, ఆర్డిటి కోచ్‌లు కుమార్, ప్రవీణ్‌లు పరిశీలించారు.



: భౌలింగ్ తీరును పరిశీలిస్తున్న ప్రతినిధులు

# చర్చిపై దాడి అమానుషం

## - వైసిపి క్రిస్టియన్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జాన్ విజయ్‌కుమార్

అనంతపురం సిటీ, మే 17 ప్రభాతవార్త

నగర సమీపంలోని చర్చిపై దాడిచేసి, చర్చిలో ఉన్న సామాగ్రిని ధ్వంసం చేయడం అప్రజాస్వామికమని వైసిపి క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జాన్ విజయ్‌కుమార్ (జానీ) విమర్శించారు. ఎస్కేయూ సమీపంలోని లోరియస్ చర్చిపై కొందరు వ్యక్తులు దాడి చేసి సామాగ్రి ధ్వంసం చేయడంతో చర్చి ఫాదర్లు వైసిపి క్రిస్టియన్ మైనార్టీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా దాడి గురించి ఆయనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చర్చిపై దాడి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. నష్టపోయిన ఫర్నీచర్స్‌కు నష్ట పరిహారం కల్పించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలకల తామస్ రాజ్‌కు మార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్లూరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



చర్చి పాస్టర్ పరామర్శిస్తున్న వైసిపి నేతలు

# అనంతపురం జిల్లా కుందుర్పి మండల శాఖ ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కుందుర్పి మండల శాఖను ఏకగ్రీవంగా ఎను న్నకున్నారు. మండల అధ్యక్షులుగా చెరుకూరి హనుమంతరాయుడుని, మండల ప్రధాన కార్యదర్శిగా దాసరి నరసింహమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. వీరితోపాటు మండల అధ్యక్షులు చెరుకూరి హనుమంతరాయుడు ,మండల ప్రధాన కార్యదర్శి దాసరి నరసింహమూర్తిలు మాట్లాడుతూ.. ప్రభుత్వ గుర్తింపు సంఘం, జాయింట్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం కలిగిన సంఘం, అలాగే ఈహెచ్ఎస్‌లో సభ్యత్వం గల సంఘంలో పని చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో మండల శాఖ మరియు జిల్లా శాఖ సమన్వయంతో చిత్తశుద్ధితో పనిచేస్తాయని తెలిపారు.



చెరుకూరి హనుమంతరాయుడు



మండల ప్రధాన కార్యదర్శిగా దాసరి నరసింహమూర్తి

# గ్రంథాలయానికి రండి విజ్ఞానవంతులు కండి



గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాల యం నందు వేసవి శిక్షణ తరగతులు జిల్లా గ్రంథాల సంస్థ అధ్యక్షులు వడ్డే వెంకట్, కార్యదర్శి పి.కమ్మన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీరాములు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు, అంకె రామలింగయ్య తెలుగు లిటరేచర్, యోగా మాస్టర్ వెంకటేషప్ప డ్రాయింగ్ మాస్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ యొక్క వేసవి శిక్షణ తరగతులకు నిర్వహించడానికి ముందుకొచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, H. Pennamma (Old Name) W/o J.Siddaiah, D.No 17/1075-C, Indira Nagar, Guntakal Town, Anantapur, A.P 515801. I have changed my name from H.Pennamma (old name) to **J. SUNITHA** (new name) hence forth my name will be called as **J. SUNITHA** for all purposes

# ఎల్ఎంఆర్ హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోండి

## - ఘనంగా హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి సవితమ్మ

అనంతపురం క్రైమ్ మే 17 ప్రభాతవార్త

ఎల్ఎంఆర్ హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం అనంతపురం నగరంలోని శారద నగర్ లో అధునాతమైన వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఎల్ఎంఆర్ ఆసుపత్రిని మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆసుపత్రిని మంత్రి కదిరించి ఘనంగా ప్రారంభించారు. అనంతరం జ్యోతిని వెలిగించి ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన అధునాతనమైన పరికరాలను, వైద్య సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ డాక్టర్ మ నోహర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలతో కూడిన ఆసుపత్రి అని ఏర్పాటు చేయడం అభినంది ంచదగ్గ విషయమన్నారు. ఆసుపత్రిలో అధునా తనమైన వైద్య పరికరాలతో నిర్మించ బడి న ఆసుపత్రిని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. రోగులకు సరిపడా 100 పడకల సామర్థంతో ఆసుపత్రిని నిర్మిం చడం సంతోషాదా యకమ న్నా రు. అన్ని విభాగాలకు సంబం ధించిన వైద్య సేవలు ఇక్కడ పొం దేలా రూపొందించడం జరిగిందన్నారు. అలాగే మంత్రితో పాటు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.



జ్యోతిని వెలిగిస్తున్న మంత్రి సవితమ్మ

# సౌర్య సాహసాలకు ప్రతీక వడ్డే ఓబన్న

## - వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణలో మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, మే 17, ప్రభాతవార్త :

స్వాతంత్ర పోరాటంలో తన సౌర్య సాహసాలతో, గెరిల్లా యుద్ధతంత్రంతో బ్రిటిస్ సైన్యాన్ని చీల్చి చెండాడి ప్రతీకగా నిలిచిన దీశాలి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న అని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మండల వడ్డెర సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక జాతీయ రహదారి సమీపలంలోని వడ్డె ఓబన ్న సర్కిల్‌లో ఆదివారం నిర్వహించిన వడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘు నాథరెడ్డి, హైకోర్టు న్యాయవాది వేముల బేబిరాణిలు ముఖ్య అతిథులుగా హజరయ్యారు. వీరితో పాటు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి హనుమప్ప, టిడిపి జిల్లా మాజీ అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, కార్యదర్శులు ఎల్ఐసి నరసింహులు, దేవళ్ల మురళీ, సామకోటి ఆదినారాయణ, రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ వలిపి శ్రీనివాసులు, జిల్లా వడ్డెర సాదికారిత కమిటీ కన్వీనర్ పల్లపు రవీంద్ర, జిల్లా వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు మల్లెల జయరాంతో పాటు వడ్డెర సంఘం నాయకులు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... వడ్డే ఓబన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్క వడ్డెర బిడ్డ కృషి చేయాలన్నారు. వడ్డెర్లు రాష్ట్రంలో 40 లక్షలకు పైగా ఉన్నప్పటికీ రాజకీయ ప్రధాన్యం లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ప్రధానంగా వడ్డె ర్లు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల గెలుపోటములలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ రాజకీయ పార్టీలు గుర్తిం చలేదన్నారు. దీంతో వడ్డెర జాతి మనుగడకే ప్రమాదం కలిగే అవకా శాలు ఉన్నాయన్నారు. వడ్డె ర సోదరులు ఎకతాటిపై నిలబడి స్వా తంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న ప్రదర్శించి పోరాట స్ఫూర్తితో తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయాల్సి న సమయం ఆసన్నమైందన్నారు. వడ్డే ఓబన్న ఆశయ సాధనకు కృషి చేస్తా మని సంకేతం ఇచ్చారు. ఇదే సంద ర్భంలో వడ్డే ఓబన్న విగ్రహ ప్రధాత ఆర్టీసి డ్రైవర్ దేరంగుల రవిని శాలువలు, పూలమాల లతో వడ్డెర సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర వాండ్లపల్లి మాజీ సర్పంచ్ బత్తల వెంకట రమణ, ఓసిసి ఐ జాతీయ అధ్యక్షుడు గొడ్డువెలగల వెంకటేష్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్, వైసిపి రాష్ట్ర నాయకులు రేపన ముని, డిఎస్పీ వేణుగోపాల్, గౌనివారిపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు రవి, కొత్తచెరువు, గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరక్టర్లు మస్తానమ్మ, అమర్‌నాథ్, వడ్డెర సంఘం నాయకులు సంజీవరాయుడు, డాబా గంగయ్య, బీసి రమణ, ఒర్సు వీరభాస్కర్, తాడిపత్రి శ్రీరాములు, మండల సేవా సంఘం సభ్యులు, వడ్డె ర సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

# రోడ్డెక్కుతున్న తాగునీటి సమస్యలు - తాగునీటి సమస్యపై గుర్రుమన్న గుర్రప్ప



బిందెలతో జాతీయ రహదారిపై బైఠాయించిన మహిళలు



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గుర్రప్ప తదితరులు

యాడికి, మే 17, ప్రభాతవార్తః

తమ కాలనీలో తాగునీటి సమస్యతో సతమతమవుతున్నా పట్టించుకునే అధికారులు లేరని రాయలచెరువులోని ఎస్బీఐ ఎదుటి కాలనీ(కొత్త కొట్టాలు)కి చెందిన గుర్రప్ప మహిళలతో కలిసి ఆందో ళనకు దిగడం, అధికార పార్టీకి చెందిన వ్యక్తే సమస్యపై నిలదీ యడం చర్చనీయాంశంగా మారింది. తమ కాలనీకి ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై బిందెలతో వచ్చిన మహిళలను కూర్చో బెట్టి నిరసనకు దిగాడు. వాహనాలు భారీగా నిలిచిపోవడంతో అటుగా వెళుతున్న డిప్యూటీ ఎంపీడీవో శశికళ, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్‌లు పరిస్థితిపై ఆరా తీశారు. రైల్వే లైనుకు సమీపంలోని ప్రహరీ పక్కన 40 కుటుంబాలకు పైగా సక్రమంగా తాగునీరు అందడం లేదని, ఈ పరిస్థితిని ఎవరూ పట్టించుకోకపోవడంతో రోడ్డెక్కాల్సి వచ్చిందని వారు తెలిపారు. సమస్యపై ఆరా తీసేం దుకు ముందుకు వచ్చిన కార్యదర్శి అరుణ్ కుమార్‌పై గుర్రప్ప ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'ఎవర్రా నువ్వు..ఇక్కడ నీళ్లు వస్తున్నాయో లేదో నీకు తీలియదా..ఏ నాకొడుకూ పట్టించుకోడా' అంటూ దూషణలకు దిగాడు. ఏదైనా సమస్య ఉంటే తమ దగ్గరికి వచ్చి తెలియజే యాలని, సమస్యను వెంటనే పరిష్కరి స్తామని అధికారులు హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు. సత్యసాయి సిబ్బంది బంద్ పాటిస్తు ఒడటం, ఉన్న బోరుబావుల్లో నీటి మట్టం తగ్గిపోవడం వంటి సమస్యలతో కొద్దిగా ఇబ్బంది ఏర్పడిందని, అయినా సక్రమంగా అందిస్తూనే ఉన్నామని కార్యదర్శి అరుణ్ కుమార్ తెలిపారు. పంచాయతీ అధికారు లు నాలుగు ప్రధాన వీధులకు రెండు ట్యాంకర్ల ద్వారా అప్పటికప్పుడే నీటిని సరఫరా చేయడంతో సమస్య సద్దుమణిగింది.

# భక్తి శ్రద్ధలతో శనేశ్వర జయంతి, అమావాస్య పూజలు

## - కాలభైరవ స్వామి ఆలయంలో 2రోజుల పాటు పూజాది కార్యక్రమాలు







పూజలు నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం కల్చరల్, మే 17 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో శనేశ్వరస్వామి జయంతి, అమావాస్య పూజలు రెండు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి నెల అమావాస్య రోజున ఆలయంలో కూష్మండ దీపోత్స వం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. శనివారం రోజు అమావాస్యతో పాటు శనేశ్వరుని జయంతి ఉండటంతో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కాలభైరవుడు అంటే కాలాన్ని శాసించే దైవంగా భావిస్తారు. అందుకే శనేశ్వరుని జయంతి సందర్భంగా ఆలయంలో కాలభైరవునికి భక్తుల చేత తైలాభిషేకం చేయించారు. నువ్వుల నూనెతో స్వామిని అభిషేకించడం వలన సకల దోషాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. అనంతరం అమావాస్య పూజల్లో భాగంగా పూజారి ధనుంజయ ఆచారి ఆలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. దోష నివారణ పూజలు, సంకల్ప పూజలు చేశారు. అమావాస్య గడియల్లో కూష్మా ండ దీపోత్స వాన్ని నిర్వహించారు. బూడిద గుమ్మడి కాయలపై దీపాలు వెలిగించి.. భైరవున్ని స్మరించుకున్నారు. ఆ తర్వాత భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం కంకణదారణ కార్యక్రమం కూడా నిర్వహించారు. స్వామి ఎదుట ఉంచి పూజించిన కంకణాలను పూజారి ధనుంజయ ఆచారి భక్తులకు అందజేశారు.

# తప్పుల తడకగా అనంతపురం నగరపాలక సంస్థ ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా - ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

ఇటీవల పలుదఫాలుగా డిఇఒ కార్యాలయం నుండి వెబ్ సైట్‌లో విడుదల చేసిన వివిధ కేడర్ల ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలో అనేక తప్పులు దొరాయని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయులు టి.ఎస్ నమోదులో వారి వివరాలు కరెక్టుగా నమోదు చేసినప్పటికీ స్టాఫ్ వేర్ లో సమస్యల వల్ల సీనియారిటీ జాబితా లో పదేపదే అదే తప్పుల లిస్టులను విడుదల చేస్తున్నారు. అనేకమంది ఉపాధ్యాయులు రాతపూర్వకంగా డిఇఒ కార్యాలయానికి తెలియజేసినట్లు తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు అన్యానికి గురై తీవ్ర గందర గోళ పరిస్థితులు ఏర్పడి నష్ట పోవడానికి అవకాశాలున్నాయి. కావున వాటిని సరిచేసి ఖచ్చితమైన సీనియారిటీ లిస్టులు వెంటనే వెబ్ సైట్‌లో విడుదల చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు వి.రాజశేఖర్, జిల్లా కౌన్సిలర్, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కమిటీ కన్వీనర్ బి.ఫణి భూషణ్ ఒక ప్రకటనలో తెలిపారు.



ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి

# జర్నలిస్టులకు పిల్లలకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ

## - ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం కల్చరల్, మే 17 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్టు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఒకటవ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న జర్నలిస్టు పిల్లలందరికీ ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అందరూ చదువుతున్న వారి పిల్లల పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చునని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. పిల్లల పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. జర్నలిస్టు పిల్లలకు ఉచితంగా నోటు పుస్తకాలు కావాలని ఆసక్తి ఉన్నవారు వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టులు డెస్క్ జర్నలిస్టులు చిన్న పత్రికలు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, యూట్యూబ్ జర్నలిస్టులు, అన్ని వర్గాల వర్కింగ్ జర్నలిస్టులు వారి పిల్లల పేర్లను నమోదు చేసుకుని వచ్చునని అన్నారు. ఆసక్తి కలవారు మే నెల 25 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వారి ఆధార్ కార్డు, అక్రిడేషన్ కార్డు జిరాక్స్ మీడియా కార్డు జిరాక్స్ కాపీలతో కుటుంబ సభ్యుల వివరాలతో అనంతపురం నగరంలోని అంకుశం పత్రిక కార్యా లయం నందు అందజేసి వారి పేర్లను రిజిస్ట్రే షన్ చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశా రు. ఇతర వివరాలకు, రిజిస్ట్రేషన్‌కై మచ్చా రామ లింగారెడ్డి 984915 2149, 73869 58666, షేక్షావలి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, సెల్ ఫోన్ నెంబర్ 9985301901, వెంకట్ సెల్ ఫోన్ నెంబర్ 7386918230లో సంప్రదించాలన్నారు.



మచ్చా రామలింగారెడ్డి

# ఫుట్‌పాత్ సరే..పార్కింగ్ సంగతేంటి..?!

## - 2017 రోడ్డు వెడల్పు చేపట్టగా ఇప్పుడు ఫుట్‌పాత్ ఏర్పాటు పనులు - పార్కింగ్ స్థలంలేక రోడ్డుపైనే వాహనాలను నిలపాల్సిన దుస్థితి - ఫుట్‌పాత్ ఏర్పాటైతే వాహనాల పార్కింగ్‌కు మరింత ఇబ్బందులు - ఫుట్‌పాత్‌తోపాటు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు



ఉరవకొండలో ఫుట్‌పాత్ ఏర్పాటు కోసం గుంతలు తవ్వుతున్న దృశ్యం



: రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాల దృశ్యం

ఉరవకొండ, మే 17 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్ ఏర్పాటు చేస్తుండటం శుభ పరిణామమే అయినా వాహనాల పార్కింగ్ సమస్య కూడా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. పాదచారులు నడవడానికి ఫుట్‌పాత్ ఏర్పాటు పనులు వారం పది రోజులుగా ఆర్అండ్‌బీశాఖ ఆధ్వర్యంలో చురుగ్గా కొనసాగు తున్నా యి. స్థానిక బళ్లారి బైపాస్ రోడ్డు నుండి వ్యవసాయ మార్కెట్ యా ర్డు వరకు 2017లో రోడ్డు వెడల్పు పనులు జరుగగా ఆక్రమ ణల తొలగిం పులు లోప భూయిష్టంగా, ఇష్టారాజ్యంగా కొనసాగాయని నాడు విమర్శలు తలెత్తాయి. ప్రతిపాధించిన మేర రోడ్డు వెడల్పులు జరుగకపోగా ఒక్కో ప్రదేశంలో ఒక్కో విధంగా నాలుగు వరుసల రహదారిని కుదించడం విశేషం. రోడ్డు వెడల్పు చేసి ఫుట్‌పాత్ సైతం నాడే ఏర్పాటు చేయాల్సి ఉండగా నిధులు సరిపోలేదన్న కారణంగా ఆ పనులు కార్యరూపం దాల్చ లేదు. ఇప్పుడు దాదాపు 10 సంవత్సరాల తరువాత ఫుట్‌పాత్ ఏర్పా టు చేయడానికిగాను పనులు చేపట్టారు. గతంలో బళ్లారి బైపాస్ నుండి వ్యవ సాయ మార్కెట్ యార్డు వరకు 1.8 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి నిర్మించగా ఇప్పుడు మల్లేశ్వర థియేటర్ వరకు 1.4 కిలోమీటర్ల మేర మాత్రమే పాదచారుల కోసం ఫుట్‌పాత్ ఏర్పాటు చేస్తున్నట్లు సంబం ధితశాఖ ద్వారా తెలుస్తోంది.

అయితే ఫుట్‌పాత్ సాధారణంగా ప్రధాన రోడ్డు కు ఇరుప్రక్కలా రోడ్డుకు రెండు, మూడు ఇంచుల ఎత్తులో నిర్మించి పాదచా రులు నడవడానికి వీలుగా బ్రిక్స్‌ను పరుస్తారని సమాచారం. అయితే ఇక్కడ పెద్ద కాలువ, రోడ్డు మధ్యగల ఖాళీ ప్రదేశంలో మట్టిని తీసివేసి బీటీ వేస్తారా లేక రోడ్డుకు సమాంతరంగా బ్రిక్స్ మాత్రమే ఏర్పాటు చేస్తారా అన్నదానిపై స్పష్టత కరువైంది. ఒకవేళ రోడ్డుకు సమాంతరంగా బ్రిక్స్ పరిచి ఫుట్‌పాత్ ఏర్పాటు చేసినా ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆ ప్రదేశం కూడా వాహ నాల పార్కింగ్‌కు మాత్రమే ఉపయోపడుతుందిగాని పాదచారులకు ఎలాంటి ఉపయోగం ఉండదని ప్రజలు చెబుతున్నారు. ప్రధాన రోడ్డుకు రెండు మూడు ఇంచుల ఎత్తులో ఫుట్‌పాత్ ఏర్పాటు చేసి ఫుట్‌పాత్‌పై వాహనాలు ఎక్కించకుండా ఇనుప రెయిలి ంగ్ ఏర్పాటు చేస్తే పాదచారులకు ఉపయోగకరంగా ఉంటుందని అంటు న్నారు. అదే క్రమంలో పట్టణంలో విపరీతంగా ఉన్న వాహనాల పార్కింగ్ సమస్యకు కూడా ఆర్అండ్‌బీశాఖ పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ఉరవ కొం డ నియోజకవర్గ కేంద్రం కావడంతో చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం ప్రతిరోజూ వందలు, వేల సంఖ్యలో ప్రజలు ఇక్కడి వస్తుం టారని కొందరు బస్సుల్లో వచ్చి వెళితే ఎక్కువశాతం మంది సొంత ద్విచక్రవా హనాలు, కార్లలో వస్తుం టారని అయితే వాటిని నిలుపుకునేందుకు ఎక్కడా పార్కింగ్ స్థలం లేకపో వడంతో ఇబ ్బందులు పడాల్సి వస్తోంది. కాలానికి తగ్గట్టు నేడు రాకపోకలు ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలు లేదా కార్లను అధికంగా విని యోగిస్తుండగా ఏదైనా పని నిమిత్తం బయటకు వచ్చి కూరగా యలుగాని, నిత్యవసరాలుగాని కొనగోలు చేసుకోవడానికి వాహనాలు పార్కి ంగ్ చేద్దామంటే ఎక్కడా స్థలంలేక రోడ్డుపైనో లేక రోడ్డు పక్కనో తప్పనిసరి పరిస్థితుల్లో వాహనాలు నిలపాల్సి వస్తోంది. ఒక్కో సమయంలో నో పార్కింగ్ ప్లేసుల్లో వాహనాలు పెట్టారంటూ పోలీసులు అపరాద రుసుములు వసూళు చేస్తున్న సందర్భాలు సైతం అనేక ఉన్నాయి. పాదచారులకు ఉప యోగపడేలా ఫుట్‌పాత్‌ను తీవ్ర రూపం దాల్చిన పార్కింగ్ సమస్య పరిష్కా రానికి పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడానికి పాలకులు, ఆర్అండ్‌బీ శాఖ దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఆహ్వానం మేరకు విందు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత బండారు శ్రావణి

## - గూగూడు కుళాయి స్వామిని దర్శించుకున్న మంత్రి సవిత ఎమ్మెల్యే బండారు శ్రావణి.



గూగూడు కుళాయి స్వామిని దర్శించుకుంటున్న మంత్రి సవిత ఎమ్మెల్యే బండారు శ్రావణి.



విందు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత ఎమ్మెల్యే బండారు శ్రావణి.

రొద్దం. మే 17 ప్రభాతవార్త.

నార్పల మండలం గూగూడు కుళాయి స్వామిని ఆదివారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రొద్దం మండలం రాగి మేకలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం యువ నాయకుడు మహబూబ్ బాషా ఆహ్వానం మేరకు అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రి సవిత ఎమ్మెల్యే బండారు శ్రావణి పాల్గొనగా వారిని సన్మానించడం జరిగింది అనంతరం మహబూబ్ బాషా కుటుంబ సభ్యులను పలకరిస్తూ వారితో కలిసి భోజనాలు చేయడం జరిగింది

# ఎపిటిఎఫ్ 257కు రాజీనామా.. కార్యకర్తలు ఎపిటిఎఫ్ 1938లో చేరిక...!



ఎపిటిఎఫ్ 1938లో చేరుతున్న ఉపాధ్యాయులు



రాజీనామాలను సమర్పిస్తున్న ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 కళ్యాణదుర్గం జోన్ ప్రాంతీయ సమావేశం స్థానిక వివేకానంద కళాశాలలో జిల్లా అధ్యక్షులు జి.రవీంద్రా అధ్యక్షతన జరిగింది. కళ్యాణదుర్గం జోన్ కళ్యాణదుర్గం, కుందుర్పి, సెట్టూరు, బ్రహ్మసముద్రం, కంబదూర్ మండలాలకు చెందిన సుమారు 180 మంది ఎపిటిఎఫ్ 257కు రాజీనామా చేసిన నాయకులు కార్యకర్తలు ఎపిటిఎఫ్ 1938లో చేరి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల చేతుల మీదుగా సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు జి.హృదయ రాజు, ఎస్.చిరంజీవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వెంకటేషులు, బీసీ తిమ్మప్ప, బొమ్మయ్య, చెన్నకేశవ, భువనేంద్ర, జగదీష్, మహేష్, సంగప్ప, ఎం కృష్ణ, అక్కులన్న, కృష్ణ, ముదిరాజ్ వన్నూరు స్వామి, మురళి,ఎల్ శ్రీనివాసులు, వీరాంజనేయులు, శ్రీదేవి, కామక్షి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 ఉద్యమ స్ఫూర్తి, పోరాటపటిమ, ప్రభుత్వం ఏదైనా ఉపాధ్యాయ సమస్యల పట్ల స్పందించే తత్వం మాకు బాగా నచ్చాయని ఆ క్రమంలోనే మేము ఎపిటిఎఫ్ 257కి రాజీనామా చేసి పోరాట సంఘంలో చేరడం జరిగిందని భవిష్యత్తులో ఎపిటిఎఫ్ 1938 సంఘ అభివృద్ధికి మేమంతా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది.

# ఉపాధిహామీ పనుల్లో కూలీలపై అదనపు భారం

## - "వేతనాలు ఎక్కువ వేయిస్తాం" అంటూ వారానికి రూ.200 వసూలు చేస్తున్న సిబ్బంది ?

పుట్లూరు, మే 17 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ పథకం కింద కూలీలకు ఉపాధి కల్పించాల్సి న అధికారులు, సిబ్బంది కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "మీ వేతనాలు ఎక్కువగా వచ్చేలా చూస్తాం", "పనిదినాలు పెంచిస్తాం" అంటూ కూలీలను నమ్మబలికి వారానికి ఒక్కొక్కరి నుంచి 200 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నట్లు బాధిత కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పనులకు హాజరవుతున్న పేద కూలీలు రోజువారీ కూలిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తరుణంలో అదనంగా డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తెస్తుండటంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డబ్బులు ఇవ్వని వారిని పనులకు పిలవకపోవడం, హాజరు నమోదు ఆలస్యం చేయడం, వేతనాలు తగ్గించేలా బెదిరింపులు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కూలీల వేతనాలు పెంచి చూపిస్తామని చెప్పి, అందులో కొంత భాగాన్ని సిబ్బంది తిరిగి తీసుకుంటున్నారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. పేదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉపాధిహామీ పథకాన్ని కొందరు సిబ్బంది ఆదాయ వనరుగా మార్చుకోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూలీలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కూలీల నుంచి అక్రమ వసూళ్ల ఆపడంతో పాటు, పారదర్శకంగా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**ఏపిడి చెన్నకేశవులు వివరణ :** ఏ పంచాయతీలో వసూలు చేస్తున్నారన్నది తమ దృష్టికి రాలేదని, వాసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే విచారణ జరిపి వసూలు చేసినట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.